క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లంకా



నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన లంకా రామశివారెడ్డిని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా లంకాను నెల్లూరు క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రత్నంకు ఖలీల్ నివాళి



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రత్నం విద్యాసంస్థల అధినేత కేవీ రత్నం భౌతిక కాయాన్ని నగర వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎండీ ఖలీల్‌అహ్మద్ గురువారం సందర్శించి నివాళులర్పించారు. రత్నం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట కార్పొరేటర్లు కర్తం ప్రతాప్‌రెడ్డి, నీలి రాఘవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, మైనార్టీ విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హంజాహుస్సేనీ, తదితరులు ఉన్నారు.

హైవేపై నిఘా పటిష్టం



మనుబోలు : త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలతో మండల పరిధిలోని జాతీయ రహదారిపై నిఘాను పటిష్టం చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని జాతీయ రహదారిపై బద్దెవోలు క్రాస్‌రోడ్డు సమీపంలో గురువారం పోలీస్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవేపై వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రూ.50 వేలు పైబడి నగదు ఉంటే సంబంధిత బిల్లులు చూపాల్సి ఉంటుందన్నారు. పరిమితికి మించి అక్రమంగా మద్యం, నగదు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విడతల వారీగా మూడు షిఫ్టుల్లో పోలీసులు విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. ఎన్నికల్లో అక్రమాలకు చోటు లేకుండా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



మనుబోలు : ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలని తహసీల్దార్ చిరంజీవి తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రాజకీయ నాయకుల ప్రచారంలో పాల్గొనరాదన్నారు. తమ విధులను పారదర్శకంగా నిర్వర్తించాలని సూచించారు. లబ్ధిదారులందరికీ రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డీటీలు శ్రీకాంత్‌రెడ్డి, శివప్రసాద్ ఉన్నారు.

ఓటేయడం మన బాధ్యత



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఓటు వేయడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోవూరు నియోజకవర్గ నోడల్ అధికారి పీ వెంకటరత్నం అన్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఓటు హక్కు వినియోగంపై గురువారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు ప్రాణం అని తెలిపారు. ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ఓటు ఆవశ్యకతను తెలియజేసే కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ రమణబాబు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల పర్వం



వైఎస్సార్‌సీపీలో చేరిన యువతతో నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి



పార్టీలో చేరిన ముత్యంశెట్టి నాగరాజుతో ఆదాల



షేక్ ఖాజాకు వైఎస్సార్‌సీపీ కండువా వేస్తున్న ఆదాల

నెల్లూరు సిటీ: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వైఎస్సార్‌సీపీలోకి వలసలు పెరుగుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. వైఎసార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నారు. దీంతో రూరల్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి రోజురోజుకు మరింత బలం చేకూరుతోంది. ఫలితంగా టీడీపీకి చెందిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వర్గం ఆందోళనకు గురవుతోంది.

ఆదాలకు కాకుపల్లి గ్రామస్తుల మద్దతు

వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి కాకుపల్లి గ్రామస్తులు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. నగరంలోని మినీ బైపాస్‌రోడ్డులోని కార్యాలయంలో ఆదాలను కాకుపల్లి గ్రామస్తులు గురువారం కలిశారు. ఒకరిద్దరు వెళ్లిపోయినంత మాత్రాన పార్టీకి నష్టం లేదని, గ్రామస్తులందరం వైఎస్సార్‌సీపీ వెంటే ఉంటామని పేర్కొన్నారు. ఆదాల మాట్లాడుతూ తనకు మద్దతు ప్రకటించిన కాకుపల్లి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి సమస్య వచ్చిన తాను ముందుండి అన్ని విధాలా సహాయసహకారాలను అందజేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌రెడ్డి, యువజన విభాగం నాయకులు శేషుగౌడ్, కాకుపల్లి నాయకులు కలివెల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

100 మంది యువత చేరిక

34వ డివిజన్‌కు చెందిన వంద మంది యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ,జనసేన, బీజేపీకి చెందిన యువత వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ రియాజ్, మున్నా ఆధ్వర్యంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పార్టీలో చేరినట్లు యువత తెలిపారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీకి చెందిన షేక్ జిలానీ, శాంతారావు, బీజేపీకి చెందిన పెంచలయ్య, తదితరులు ఉన్నారు. మినీబైపాస్‌రోడ్డులోని ఆదాల కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మలిరెడ్డి కోటారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ ఇన్‌చార్జి చేరిక

- 24వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ టీడీపీ ఇన్‌చార్జిగా కొనసాగుతున్న ముత్యంశెట్టి నాగరాజు ఆ పార్టీని వీడారు. నగరంలోని ఆదాల నివాసంలో ఆయన సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి, క్లస్టర్-3 అధ్యక్షుడు టీవీఎస్ కమల్, 24వ డివిజన్ ఇన్‌చార్జి అనపరెడ్డి శేఖర్, జిల్లా విద్యార్థి విభాగం నాయకులు పాతపాటి ప్రభాకర్, మైనార్టీ నాయకులు పఠాన్ అస్లామ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
- 30వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకుడు షేక్ ఖాజా ఆ పార్టీని వీడారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరేందుకు స్వచ్ఛందంగా వచ్చిన షేక్ ఖాజాను ఆదాల అభినందించి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. 30వ డివిజన్ వైఎస్సార్‌సీపీ నాయకులు సతీష్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.
- 31వ డివిజన్ టైలర్స్ కాలనీకి చెందిన 30 కుటుంబాలు ఆదాల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు వెండిపల్లి కామాక్షమ్మ, డివిజన్ ఇన్‌చార్జులు బోయిల్ల ఆదిరెడ్డి, టీవీఎస్ కమల్, అయిరెడ్డి సుబ్బారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో నగరంలోని ఆదాల కార్యాలయంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వెండిపల్లి పెంచలయ్య, రామాపురం రాధమ్మ, పీ కళ్యాణి, ఆర్ మాధవి, డీ రాజ్యలక్ష్మి, ఆర్ చెన్నకేశవులు, సీతారామయ్య, వెంకయ్య, డీ రత్నం తదితరులు వారి మిత్రబందం ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు



ఆర్ఎస్సార్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ తెలిపారు. నెల్లూరురూరల్, సిటీ నియోజకవర్గాల పరిధిలోని భక్తవత్సలనగర్‌లోని కేవీ న్నార్ మున్సిపల్ హైస్కూల్, నవాబుపేటలోని బీవీఎస్ బాలికల హైస్కూల్, స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ఎస్సార్ మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రాలను గురువారం కలెక్టర్ సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉండే పాఠశాలల్లో ఓటరు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు ఉందో తెలుసుకుని ఆ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటర్లు ఓటేయవచ్చన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వేసవి దృష్ట్యా ఓటర్లు వడదెబ్బకు గురవకుండా నీడ, తాగునీరు, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపులు, విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కలెక్టర్ వెంట నెల్లూరు సిటీ, రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్‌మర్మత్, మలోల, సెక్టోరియల్ అధికారులు పీ హరికృష్ణ, రాజేష్‌కుమార్, సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రధాన అజెండా



ఎంపీ విజయసాయిరెడ్డిని కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు



వేణుంబాకను సత్కరిస్తున్న వడ్డెర సంఘ నాయకులు

నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రధాన అజెండా అని ఆ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘ నాయకులు, నగరానికి చెందిన ముస్లిం పెద్దలు, జిల్లా వడ్డెర సంఘ నాయకులు, పలు సేవా సంఘాల ప్రతినిధులు నగరంలోని రామ్మూర్తినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ విజయసాయిరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీకే తమ మద్దతు అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని గెలిపించుకుంటామన్నారు. అనంతరం ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు సిటీ అభ్యర్థి మహ్మద్ ఖలీల్, తదితరులు ఉన్నారు.

ఎంసీఎంసీని పరిశీలించిన కలెక్టర్



మీడియా సెంటర్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(పొగతోట): సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ (ఎంసీఎంసీ)ని కలెక్టర్ ఎం హరినారాయణన్ గురువారం పరిశీలించారు. మీడియా సెంటర్‌లో ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులకు సంబంధించి వస్తున్న అడ్వర్టైజ్‌మెంట్లను ఎప్పటికప్పుడు రిజిష్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ కిషోర్ పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించండి



మౌలిక వసతులను పరిశీలిస్తున్న కమిషనర్ వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్‌మర్మత్ గురువారం పరిశీలించారు. ముంగమూరువారి వీధి, గాంధీనగర్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి సూచనలు చేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు.

ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న పోలీసు, బీఎస్ఎఫ్ బలగాలు

నెల్లూరు(క్రైమ్): త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ అల్తాఫ్‌హుస్సేన్ ప్రజలకు సూచించారు. ఓటర్లకు భద్రత, భరోసా కల్పించేందుకు దర్గామిట్ట పోలీసుస్టేషన్ పరిధిలోని కేవీఆర్ పెట్రోల్ బంకు, ఫత్తేఖాన్‌పేట,మాగుంటలేఅవుట్, కొండాయపాళెం గేట్, పొదలకూరురోడ్డు, అంబేడ్కర్‌నగర్, తదితర ప్రాంతాల్లో బీఎస్ఎఫ్ బలగాలతో పాటు పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అల్తాఫ్‌హుస్సేన్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా అక్రమ మద్యం నిల్వలు, పంపిణీ, తదితరాలను గుర్తిస్తే డయల్ 112 లేదా పోలీసుస్టేషన్‌కు సమాచారం అందజేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్షయ వ్యాధిపై అవగాహన



మాట్లాడుతున్న అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలీ

నెల్లూరు(వేదాయపాళెం): నగరంలోని ఆర్ఎస్సార్ స్కూల్‌లో రైతుబజార్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలీ మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షయ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను వివరించారు. అనంతరం క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ మిస్బా సుల్తాన్, సీఓ వేణుగోపాల్, ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధాశ్రమంలో గురువారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. నెల్లూరు వాసన్ ఐ కేర్ వైద్యసిబ్బంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. నేత్ర శస్త్రచికిత్సలు అవసరమైన వృద్ధులకు ఉచితంగా చేసి కంటి అద్దాలను అందజేయనున్నట్లు వాసన్ ఐ కేర్ వైద్యులు తెలిపారు. గీతామయి వృద్ధాశ్రమ నిర్వాహకులు తమ్మినేని పాండు, సరళ, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీపై చర్యలకు డిమాండ్

నెల్లూరు(వేదాయపాళెం): సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఇన్‌చార్జి సోషల్ వెల్ఫేర్ డీడీ రమేష్‌పై చర్యలు తీసుకోవాలని యానాది సంక్షేమ సంఘ రాష్ట్రాధ్యక్షుడు పెంచలయ్య, దళిత నాయకులు కొప్పోలు రఘు డిమాండ్ చేశారు. సుబేదారుపేటలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యానాదుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు మానికల మురళి, ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు, మహిళా అధ్యక్షురాలు ఉష, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

నెల్లూరు(దర్గామిట్ట):వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నగర పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించారు. మహిళా విభాగ అధ్యక్షురాలిగా కాకుటూరు లక్ష్మీసునంద, విద్యార్థి విభాగ అధ్యక్షురాలిగా తిరకాల శేషసాయి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తాళ్లూరు సురేష్‌బాబు, వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడిగా యల్లాల వెంకటేశ్వరరెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడిగా ఎం మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా అబ్దుల్ అజీజ్, దివ్యాంగుల విభాగ అధ్యక్షుడిగా సయ్యద్ రియాజ్‌ను నియమించారు.

24న 'పోలూరి' శతజయంతి ఉత్సవాలు

నెల్లూరు(బృందావనం): ఆంధ్ర వాల్మీకి, బ్రహ్మవిద్యాచార్య పోలూరి హనుమజ్జానకీ రామశర్మ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 24న 5వ సమావేశం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వేదం రాధాకృష్ణమూర్తి గురువారం తెలిపారు. పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజం హాల్‌లో మెట్టు రామచంద్రప్రసాద్ అధ్యక్షతన సాయంత్రం 6గంటలకు జరిగే సమావేశంలో పోలూరి రచించిన నలచరిత్రపై ఉపన్యాసం ఉంటుందన్నారు. సాహితీవేత్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మలిరెడ్డిని కలిసిన యువత



నెల్లూరు సిటీ: ఇటీవల వైఎస్సార్‌సీపీలో చేరిన ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డిని దర్గామిట్టలోని ఆయన కార్యాలయంలో బీవీనగర్, ముత్యాలపాళెం యువత గురువారం కలిసి మద్దతు తెలిపారు. ముత్యాలపాళేనికి చెందిన మల్లికార్జున, చంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్ ఆర్మీ ఇంటింటా ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ఏపీఆర్ ఆర్మీ సభ్యులు

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ డివిజన్ ఇన్‌చార్జి తాళ్లూరు సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఏపీఆర్ ఆర్మీ కమిటీ సభ్యులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కొండాయపాళెం, షార్ కాలనీ ప్రాంతంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలతో పాటు మొక్కలను పంచారు. వైఎస్సార్‌సీపీ నుంచి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, నెల్లూరు ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీఆర్ ఆర్మీ కమిటీ సభ్యులు వైవీ రెడ్డి, ఎం శ్రీధర్‌బాబు, అల్లాబక్షు, ఇక్బాల్, ఖలీల్, సింహారెడ్డి, రాష్ట్ర మహిళా నాయకులు పెరుమాళ్ల పద్మజాయాదవ్, మాజీ కార్పొరేటర్ వేల్పుల రజిని, జిల్లా క్రిస్టియన్ సెల్ మహిళాధ్యక్షురాలు షాలిని, జిల్లా మహిళ నాయకురాలు శైలజాయాదవ్, అనితారెడ్డి, ఆదిలక్ష్మి, అనుపమ, నాయకులు ఇస్మాయిల్, జిలానీ, మహమ్మద్, క్లస్టర్-2 ఉపాధ్యక్షులు దువ్వూరు భాస్కర్‌రెడ్డి, డివిజన్ నాయకులు కొండూరు దిలీప్‌కుమార్‌రెడ్డి, షేక్ రసూల్, కట్టా ఏడుకొండలు, రాజా, ప్రసన్నమ్మ, సువార్తమ్మ, తదితరులు పాల్గొన్నారు

వాణిజ్య ప్రాంగణాల్లో పరిశుభ్రత పాటించండి



హోటల్ నిర్వాహకులకు సూచనలు చేస్తున్న ఎంహెచ్‌ఓ వెంకటరమణ

నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్ పరిధిలోని వ్యాపార, వాణిజ్య ప్రాంగణాలను వాటి నిర్వాహకులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ జరిమానాలు విధిస్తామని మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్ వెంకటరమణ హెచ్చరించారు. స్టోన్‌హౌస్‌పేట, ట్రంకురోడ్డు, సంతపేట, తదితర ప్రాంతాల్లోని హోటళ్లు, బేకరీలు, తదితర ఆహార విక్రయ కేంద్రాల ప్రాంగణాలను గురువారం ఆయన పరిశీలించారు. పారిశుధ్యంపై సూచనలు చేశారు. వ్యాపార, వాణిజ్య కేంద్రాల నిర్వాహకులు చెత్తబుట్టలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. వాటిపై కార్పొరేషన్ లోగో స్టిక్కర్‌ను అతికించాలని సూచించారు. చెత్తసేకరణ వాహనాలు వచ్చినప్పుడు మాత్రమే వ్యర్థాలను అందజేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల మురుగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. అనంతరం సంతపేట ప్రాంతంలోని డ్రైనేజీల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ఆయన వెంట శానిటేషన్ సూపర్‌వైజర్ సురేంద్ర, ఇన్‌స్పెక్టర్లు షరీఫ్, చంద్ర తదితరులు ఉన్నారు.

ఆదాలను ఆశీర్వదించండి



కందమూరు గిరిజన కాలనీలో ప్రచారం చేస్తున్న పాలకీర్తి రవి

నెల్లూరు సిటీ: వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాలకీర్తి రవి రూరల్ మండలం కందమూరు గిరిజన కాలనీలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీయిజానికి తావులేని ప్రశాంత రూరల్ నియోజకవర్గ నిర్మాణం ఆదాలతోనే సాధ్యమన్నారు. రూరల్ నియోజకవర్గ సమన్వయ కర్తగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఆదాల చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గమనించి రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, స్వర్ణ జీవన్‌ప్రసాద్, కామాక్షమ్మ, రోజారాణి, ఉషారాణి, ఉష, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు...